

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు

నెల్లూరు

మంగళవారం

01 జులై 2025 పేజీలు : 08


## నాణ్యత ప్రమాణాలతో

# పారిశుద్ధ్య పనులు

### మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



- 45 డివిజన్లోని పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి
- వర్షాకాలం దృష్ట్యా 6.7 కిలోమీటర్ల కాలువల శరవేగంగా పూడిక తీత పనులు
- గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖకు చెందిన రూ.3 వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆగ్రహం

నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

స్థానిక 45వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సోమవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల మేర పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మున్సిపల్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మురికి ప్రదేశాల్లో, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల్లో మంత్రి నారాయణ స్వయంగా నడిచి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో తాగునీరు, చెత్త తొలిగింపు, పూడికతీత పనులు ముఖ్యమైనవన్నారు. వాటికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

-మిగతా 2లో

## గిరిజనుల ఆవేదన

గిరిజనుల పక్కా ఇళ్ల నిర్మాణంలో వైసీపీ నాయకుడు తన చేతివాటం ప్రదర్శించి నిధులు కాజేసిన ఉదంతం పొదలకూరు మండలం నావూరుపల్లి పంచాయతీలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.



# బిల్లులు కాజేశారు

## అసంపూర్తిగా వదిలేశారు



- పక్కా ఇళ్ల నిర్మాణంలో వైసీపీ నాయకుడి చేతివాటం..

పొదలకూరు, మేజర్‌న్యూస్ :

నావూరుపల్లి పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలో యాకసిరి స్వాతి, నల్లి అంకోజ్, ధను జయమ్మ, ఇండ్ల పోలమ్మలకు 2023లో పక్కా ఇల్లు మంజూరయ్యాయి. గత ప్రభుత్వంలో మంజూరైన ఈ ఇళ్ల నిర్మాణంలో గిరిజనుల అమాయకత్వాన్ని అలుసుగా చేసుకొని ఆ గ్రామానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు.. వారి పేరుతో 2023లోనే ఇల్లు నిర్మించకుండానే నిర్మించినట్లు చూపించి బిల్లులు చేసుకుని స్వాహా చేశాడు. కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన ఆ వైసీపీ నాయకుడు తన తెలివితేటలను ప్రదర్శించి నేరుగా గిరిజనుల ఖాతాల్లోనే బిల్లులు జమ అయ్యేటట్లు చేశాడు. ఇళ్ల నిర్మాణం చేపడతానని చెప్పి వారి ఖాతాల్లోని నగదు డ్రా చేయించుకొని మింగేశాడు. నగదు తీసుకొని ఏడాదైనా ఇళ్ళ నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ గిరిజనులు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆ కాంట్రాక్టర్‌ను ప్రాధేయపడ్డారు. దీంతో ఆ వైసీపీ నాయకుడు బిల్లులు పడ్డాక ఏడాది తర్వాత నింపాదిగా 2024లో తూతూ మంత్రంగా ఇళ్ళ నిర్మాణం చేపట్టి వాటిని అసంపూర్తిగా వదిలేశారు. కిటికీలు తలుపులు అమర్చలేదు, గోడలకు ప్లాస్టింగ్ చేయలేదు, ఫ్లోరింగ్ నిర్మాణం అసలే చేయలేదు. గోడలు నెర్రెలు బారి దుర్భరంగా తయారయ్యాయి. ఇళ్ళ నిర్మాణాన్ని పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిర్మాణం పూర్తి కాకుండానే బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించి

-మిగతా 2లో

## ఎస్పీ పీజీఆర్ఎస్‌కు

# 74 ఫిర్యాదులు



జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా వ్యాప్తంగా 74 ఫిర్యాదులు అందాయి.

వివరాలు 8లో

2లో





## బాలికల ఉన్నత పాఠశాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్న

# మంత్రి నారా లోకేశ్

మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మూలపేట ఆధునీకరణ పనులకు ఈ నెల 7న శంకుస్థాపన జరుగుతుందని మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.

- పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి నారాయణ
- పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్ష తరగతి గదులు, పిల్లల సంఖ్యపై ఆరా
- 54 ప్రభుత్వ పాఠశాలలను నాలుగేళ్లలో వీఆర్‌సీ తరహాలో సిద్ధం చేస్తాం

## చరిత్రలో నిలిచిపోయేలా..

# రొట్టెల పండుగ ఏర్పాట్లు

### మంత్రి నారాయణ వెల్లడి



కుల మతాలకు అతీతంగా.. మత సామరస్యాలకు ప్రతీకగా.. 6 నుంచి నెల్లూరులో జరిగే రొట్టెల పండుగకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.

05

## బాలికల ఉన్నత పాఠశాల ఆధునీకరణ పనులను

# శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మూలపేట ఆధునీకరణ పనులకు ఈ నెల 7న శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని మూలపేటలో ఉన్న బాలిక ఉన్నత పాఠశాల ఆధునీకరణ



పనులను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తరగతి గదులు, పిల్లల సంఖ్యపై అడిగి వివరాలు తీసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఘనమైన చరిత్ర కలిగిన వీఆర్సీ పాఠశాలను గత వైసీపీ ప్రభుత్వం మూసేసిందని మండిపడ్డారు. అయితే తమ ప్రభుత్వం వచ్చాక వీఆర్సీ పాఠశాలను పునః ప్రారంభించామని తెలిపారు. ఎన్‌సీసీ గ్రూప్, నారాయణ గ్రూప్ పర్యవేక్షణలో అధునీకరణ పనులు శరవేగంగా జరిగాయని ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దిన తన పిల్లలకి, ఎన్సిసి సిబ్బందికి అయన అభినందనలు తెలిపారు. అయితే వీఆర్సికి నారాయణ విద్యాసంస్థల నుంచి అకాడమిక్ సపోర్ట్ ఇస్తామన్నారు. 7వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా మూలపేట స్కూల్ పనులను కూడా లోకేష్ శంకుస్థాపన చేస్తారని వివరించారు. 1050 మంది పిల్లలకు విద్యాభ్యాసం చేసేలా ఆధునికరిస్తామన్నారు. సిటీలో ఉన్న సుమారు 54 ప్రభుత్వ పాఠశాలలను నాలుగేళ్లలో వీఆర్‌సీ తరహాలో సిద్ధం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 14 పాఠశాలలను దాతల సహకారంతో ఏడాదిలోపు పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం డీఎస్ఆర్ కంపెనీ అధినేత సుధాకర్ రెడ్డి మాట్లాడారు. మంత్రి పిలుపు మేరకే వీఆర్సీ ఆధునీకరణ పనులు చూశామని, చూసిన వెంటనే ఒక స్కూల్‌ను కూడా దత్తత తీసుకోవాలని అనిపించిందన్నారు. మంత్రి నారాయణ పిలుపు మేరకు మూలపేట బాలిక ఉన్నత పాఠశాల ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. అడ్మిషన్స్ పెరిగితే అదనపు గదులు కూడా నిర్మిస్తామని ఆయన చెప్పారు. డీఎస్ఆర్ ట్రస్టు ద్వారా అల్లూరులో ఇంటర్నేషనల్ స్థాయిలో స్కూల్, హాస్పిటల్, స్కిల్ డెవలప్మెంట్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో పాటు డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, 40 డివిజన్ ప్రెసిడెంట్ గండవరం నాని, వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి రాజేశ్వరి పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగులకు జేసీ కార్తీక్ ల్యాప్‌టాప్‌లను అందించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 11 మంది దివ్యాంగులకు 11 ల్యాప్‌టాప్‌లను అందించారు. ఒక్కొక్క ల్యాప్‌టాప్ సుమారు రూ.42 వేలు కాగా మొత్తం 4.62లక్షల విలువైన ల్యాప్‌టాప్‌లను అందించారు. కార్యక్రమంలో డీఆర్వో ఉదయభాస్కర్ రావు, కలెక్టరేట్ ఏవో విజయకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ మహ్మద్ అయూబ్, సూపరింటెండెంట్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు కాజేశారు.. అసంపూర్తిగా వదిలేశారు !



(మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టర్ వద్ద తన స్వామిభక్తిని చాటుకున్నాడు. ప్రస్తుతం అసంపూర్తి ఇళ్లలో నివాసం ఉండలేక గిరిజనులు బయట గ్రామాలకు పనుల నిమిత్తం వెళ్లిపోయారు. ఉన్న ఒకరిద్దరు అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అసంపూర్తిగా ఉన్నమాట వాస్తవమే : హౌసింగ్ ఏఈ మహేష్**

నావూరుపల్లి గిరిజనుల పక్కా ఇళ్ల నిర్మాణంలో భాగంగా 2022–23లోనే ఒక్కో ఇంటికి రూ.1.5 లక్షల చొప్పున బిల్లులు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణం మాత్రం అసంపూర్తిగా ఉన్నమాట వాస్తవమేనని, అందుకు సంబంధించి నావూరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రదీప్‌కు మెమో జారీ చేశామని తెలిపారు.

## నాణ్యత ప్రమాణాలతో పారిశుద్ధ్య పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో డ్రైన్స్ పనులన్నీ త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తామని చెప్పారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో నెల్లూరులో వర్షాలు కురుస్తాయన్నారు. 6.7 కిలోమీటర్ల పరిధిలోని కాలవలన్నింటిలో పూడికతీత పనులు ప్రారంభించామని తెలిపారు. పదిహేను రోజుల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్ళిందని మండిపడ్డారు. పది లక్షల కోట్లు అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లారని దుయ్యబట్టారు. మున్సిపల్ శాఖకు చెందిన రూ.3 వేల కోట్లను పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి అనుభవంతో పరిస్థితులు గాడిలో పడుతున్నాయన్నారు. వైఎస్ఆర్‌సీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొద్దిగా ఓపిక పడితే హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద పిల్లలకోసం సిద్దమైన వీఆర్ హైస్కూలులో నేటి నుంచి తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మంత్రి నారాయణ ముందస్తు చర్యలు చేపట్టారన్నారు. 40 కాలువల్లో పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రాజధాని నిర్మాణంలో బిజీగా ఉన్నా సిటీ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ క్లస్టర్ అజయ్, కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి, ప్రెసిడెంట్ సుజన్, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.



### విజయదశమికి లబ్ధిదారులకు

# గృహాలు అందజేస్తాం

**కమిషనర్ వైఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసి, విజయదశమి నాటికి బీ, సీ కేటగిరీల డబల్ బెడ్ రూమ్ గృహాలను లబ్ధిదారులకు అందించనున్నామని కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనున్నామని తెలిపారు. వివిధ కారణాల వల్ల లబ్ధిదారులకు కొన్ని గృహాలు మంజూరు కాలేదని, వాటికోసం గతంలో చెల్లించిన మొత్తాలను తిరిగి లబ్ధిదారులకు అందిస్తామని కమిషనర్ వెల్లడించారు. విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 1, ఆప్కాస్ 2, ఇంజనీరింగ్ 7, టిడ్కో హౌసింగ్ 20, రెవెన్యూ 3, టౌన్ ప్లానింగ్ 9, పబ్లిక్ హెల్త్ 5, మొత్తం 47 అర్జీలను కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. నిర్దేశించిన సమయంలోపు సమస్యలన్నిటిని పరిష్కరించాలని విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టౌన్ ప్లానింగ్ సిపి హిమబిందు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాన్న జైల్లో ఉన్నా.. కార్యకర్తల్లో మనోధైర్యం

**కాకాణి పూజిత**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తమ తండ్రి, మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి జైల్లో ఉన్నప్పటికీ ఆదరణ తగ్గలేదని.. కార్యకర్తల్లో మనోధైర్యం ఉందని కాకాణి పూజిత అన్నారు. సోమవారం ముత్తుకూరు పార్టీ కార్యాలయంలో మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా పార్టీ నాయకత్వాన్ని పరిచయం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సన్మానం కార్యక్రమం చేపట్టారు. అనంతరం పూజిత మాట్లాడారు. ఈనెల 3వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు వస్తున్నట్లు అన్నారు. జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శ చేస్తారన్నారు. పార్టీ నాయకత్వం బలంగా ఉందన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని ఆమె అన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన తప్పనిసరిగా పాటించాలి



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో సిబ్బంది సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ షాను అన్నారు. ఆమె సోమవారం మండలంలోని బెడుసుపల్లి, నాగరాజుపల్లి, గంగవరం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన అందిస్తూ ప్రీస్కూల్ హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ఫేస్ యాప్ ద్వారా పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు అంగన్వాడి కార్యకర్తలు నారాయణమ్మ, ఫణిరాజకుమారి, ఎలీసమ్మ పాల్గొన్నారు.

# దేవిరెడ్డి శారద ట్రస్టు సేవలు అభినందనీయం

- ట్రస్టులోని హైస్కూల్, ఆసుపత్రి, స్కిల్‌డెవలప్‌మెంటు సెంటర్‌ను సందర్శించిన మంత్రి నారాయణ
- ఇదే తరహాలో నెల్లూరునగరంలోని మున్సిపల్ పాఠశాలల అభివృద్ధికి కృషి
- మూలపేట బాలికల పాఠశాలను దత్తత తీసుకున్న డిఎస్ఆర్‌కు ధన్యవాదాలు
- ఈనెల 7న మంత్రి లోకేష్‌చే విఆర్ హైస్కూల్ ప్రారంభోత్సం, మూలాపేట బాలికల హైస్కూల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రశంసించారు. సోమవారం అల్లూరులోని డిఎస్ఆర్ ట్రస్టు ప్రాంగణంలోని హైస్కూల్, ఆసుపత్రి, స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ దేవిరెడ్డి శారదా ట్రస్టు నిర్వాహకులు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దశరధరామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి విద్య, వైద్యం పేదలకు చేరువ చేయడంలో విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అల్లూరు మండలంలోని పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారని, వసతి సౌకర్యం కూడా కల్పిస్తున్నారన్నారు. ఇక్కడ సుమారు 400 నుంచి 500మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అత్యాధునిక వసతుల్కెన కంప్యూటర్ ల్యాబ్స్, తరగతి గదులు చాలా బాగున్నాయని కితాబిచ్చారు. ఇదే తరహాలో నెల్లూరు నగరంలోని 54 మున్సిపల్ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే డిఎస్ఆర్ ట్రస్టును సందర్శించినట్లు చెప్పారు. ఎక్కడైనా బాగుంటే చూడడం దానిని ఆచరించడం తన విధానంగా మంత్రి చెప్పారు. అలాగే దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి నెల్లూరు నగరంలోని మూలాపేట బాలికల హైస్కూల్‌ను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మూలాపేట బాలికల హైస్కూల్‌లో 14 తరగతి గదులు, ఇతర నిర్మాణాలను డిసెంబరులోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈనెల 7వ తేదీన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నెల్లూరునగరంలోని విఆర్ మున్సిపల్ హైస్కూల్ ప్రారంభోత్సవం, మూలాపేట ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పి-4లో భాగంగా మూలాపేట బాలికల హైస్కూల్‌ను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చిన దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ ట్రస్టు నిర్వాహకులు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దశరధరామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ట్రస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుని సేవలపై డాక్టర్ కరుణాకర్ కవితా ప్రసంశలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వైద్యవృత్తి సేవా మార్గం కాపాడవల్సిన బాధ్యత వైద్యుని కర్తవ్యం.. ధరణిలో ధన్వంతరి బిడ్డ వైద్యుడు, తను మనిషి ప్రాణాలను నిలబెట్టే మరో బ్రహ్మ, అహర్నిశలు తన మేధాశక్తిని రోగాలచికత్సలో వినియోగించి బాధలనుండి విముక్తి కావించె మహొన్నతుడు, కాలమెరగక, కుటుంబమని చూడక, బంధుప్రీతిని వదలి, విలాసాలకు దూరంగా తనులేకపొతే రాలు ప్రాణాలెన్నో అని మదిలో మెదులుతుండగా తన కర్తవ్య నిర్వహణ ముక్యమని భావించి, వైద్య వృత్తి దేవుడిచ్చిన వరంగా సేవలందిస్తున్న వైద్యులు ఏందరో ఉన్నారు. ఈ భూమి మిద అలాంటి వైద్యులందరికి వైద్యులదినోత్సవ శుభాకాంక్షలు చంద్రునికి మచ్చవలె కొందరి వల్ల వైద్య వృత్తికి మరకలంటుతున్నవెళ అందరిని అలానే ప్రజలు గాటకడుతున్నవేళ వారు, వీరు మేల్కొనాల్సిన అవసరం ఏంతైన వుంది. అందరిని చైతన్య పరచవల్సిన అవసరం వుంది కనుక అలాంటి మంచి ఆలోచన ఇద్దరిలో అనగ ఇటు వైద్యులలో అటు ప్రజలలో కలిగినవేళ రోగి.. డాక్టర్ మధ్య ఏర్పడిన అనుమానాలు తోలగి, అసమానతలు రూపు మాపి పవిత్రమైన కర్తవ్యబాంధవ్యం ఏర్పడును తద్వార మెరుగైన సెవలు అందుటనే కాక ప్రజలకు, వారినుండి వైద్యులకు సరైన గౌరవం లభించును దీనిద్వార సర్వెజనా సుఖనోభవంతు అనే నానుడి నిజమగును. ఇదే కదా అలనాటి చరకుని నుండి ఇలనాటి రోబోటిక్ డాక్టర్ వరకు ప్రతి ఒక్కరు కోరుకున్నది ఇలాంటి ఆలోచనలకు పురుడుపొసిన బీసీ రాయ్ జన్మ దినంగా జరుపుకునె వైద్యులదినోత్సవం కావలని ఆశిస్తూ.. సుదినం ఈదినం, మరపు రాని దినం ఇది, మరచిపొని రోజు ఇది, సర్వరోగాలకు అడ్డుకట్టవెసి, ప్రాణం పొసె మరోబ్రహ్మల రోజు ఇది.. ఓపికయో సుగుణ హారమై, శ్రమకు మారు పేరై, మాటలతో అమృతాన్ని రోగులకిచ్చి, వారి గుండె చప్పుడుగా నిలిచె మనిషి డాక్టర్.. అంత పవిత్రత బూడిద పన్నీరై నిర్లక్ష్యానికి మారు పేరౌతున్న వేళ రాజకీయ రంగుపులుముకుని కూదెలౌతున్న తరుణంలో మనిషి ప్రాణాలకు డాక్టర్ వృత్తికి మకిలిపడుతున్న ఈ క్షణంలో సరిదిద్దుటకై కాపాడుటకై మేలుకో మేలుకో వైద్యసోదరా అపోహల్లో ఉన్న ప్రజలను మేలు కొలుపు సోదరా.. ఇదే మన ఆలోచన, గమ్యం మన మిషన్ సేవ సోదరా.. నీ డైనమిక్ డెడికెషన్ ముందు.. నీ కళాత్మక నిర్మాణంలోనీవే నీవే హీరో వైద్యుడా నీకు ఇవే మా శుభాకాంక్షలు..

# వైసీపీ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంగా రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేసి పంచాయతీరాజ్ ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా ఉన్నటువంటి పరిస్థితుల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని వాటి సమస్యలన్నిటిని కూడా సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. అందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ గోగుల వెంకయ్య మరియు జిల్లా అధ్యక్షులు ఆలపాక శ్రీనివాసులు, ఆధ్వర్యంలొ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జిల్లా కేంద్రంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు బండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే న్యాయ విచారణ జరపాలని పేర్కొన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం మేరకు ఉపాధి హామీ పనులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరపాలని, ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని తెలియజేశారు. అలాగే గ్రామ సర్పంచులకు తల్లికి వందనం పథకాన్ని తక్షణమే వర్తింపజేయాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన నిధులను దాదాపు 1150 కోట్లు వెంటనే స్థానిక సంస్థలకు జమ చేయాలని, ఈ బిల్లులు చెల్లింపుల్లో రాజకీయ జోక్యంను నివారించాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 73,74 సవరణ మేరకు సర్పంచ్‌కి ఉన్న అధికారాలను అమలు చేయాలి. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న సర్పంచులకు, ఎంపీటీసీలకు, జెడ్పిటిసిలకు ఎంపీపీలకు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలను పెంచాలని తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పంచాయతీరాజ్ విభాగ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుళాయి కనెక్షన్ తొలగించిన అధికారులు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటి పన్ను చెల్లించని ఒక భవనానికి కుళాయి కనెక్షన్ తొలగించి నట్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ సోమవారం తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 41 డివిజన్ ప్రాంతంలో శివగిరి కాలనీ నందు ఓ భారీ భవనానికి 20 సంవత్సరాలు నుండి, రాజీవ్ గృహకల్ప ప్రక్కన 15 సంవత్సరంల నుండి కనీసం ఇంటి పన్ను, కుళాయి పన్ను లేకపోవడంతో, ఈ విషయం ఆ ప్రాంత రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సచివాలయ సిబ్బంది దృష్టికి వెళ్లడంతో, ఉన్నతాధికారుల ఆదేశాలతో వెంటనే ఆ భారీ భవనానలకు కుళాయి కనెక్షన్ కట్ చేశారు. అంతే కాకుండా, ఆ భవనానికి పన్ను విధించాలని, అందుకు సంబంధిత డాక్యుమెంట్స్ ఇవ్వాలని సంబంధిత భవన యజమానిని, అధికారులు కోరడం జరిగింది. లేనిచో ఉన్నతాధికారుల ఆదేశానుసారం మున్సిపల్ నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆ ప్రాంత ఆర్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## ఉపాధి హామీ సిబ్బంది టీడీపీ నాయకులకు సత్కారం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది మూడోసారి పొదలకూరు మండల టీడీపీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తలచీరు మస్తాన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి పల్లారపు కృష్ణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడులను సోమవారం పార్టీ కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో నరసింహారావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది మరియు మండలంలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలని నాయకులను కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు పని కల్పించడంతోపాటు పొదలకూరు మండల సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో మండల అధికారులతో తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## వీఓఏలు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వీవోఏలు వారి పరిధిలోని పొదుపు సంఘాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఏపీఎం శారప్రవంతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో వీవోఏలు, సీసీలతో సంఘమిత్ర ఈసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొదుపు సంఘాల సమావేశాలను ప్రతినెల నిర్దేశించిన విధంగా నిర్వహించి సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. బ్యాంకు లింకేజీ రుణాల మంజూరుకు సంబంధించిన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బకాయిల రికవరీలు, తదితర అంశాలపై చర్చించి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనను అడ్డుకోవడమే కూటమి లక్ష్యం

- జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి కూటమి ప్రభుత్వం తట్టుకోలేక పోతుంది
- తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ మంత్రి అనిల్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి స్పష్టం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శిం చేందుకు జులై 3వ తేదీన నెల్లూరుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి రానున్నట్లు తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అయితే ఈ పర్యటన అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం రకరకాలుగా కుట్రలు చేస్తుందని ఆరోపించారు. సోమవారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే ప్రజల ఆదరణ చూసి తట్టుకోలేక పర్యటనకు కనీసం హెలిప్యాడ్ పర్మిషన్ ఇవ్వ కుండా కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. హెలిప్యాడ్ అనుమతి ఇవ్వకపోయినా జులై మూడున మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరుకు రావడం తథ్యమని చెప్పారు. పర్యటన సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో జైల్‌లో ములాఖత్ అవుతారని పేర్కొన్నారు. ప్రతి పర్యటనలోనూ జగన్‌ని అడ్డుకుని రాజకీయ కక్షకి ప్రభుత్వం పాల్పడుతోందని వివరించారు. మాజీ మంత్రి అనిల్ మాట్లాడుతూ హెలిప్యాడ్ కోసం అనేక ప్రాంతాలు అన్వేషించామని తెలిపారు. ఎవరికి ఇబ్బంది లేకుండా జగన్ పర్యటన చేయాలని ప్లాన్ చేశామని అన్నారు. దగ్గర్లోని కొత్తూరు సమీపంలోని ఓ పాఠశాలలో హెలిప్యాడ్ ఏర్పాటుకి ప్రయత్నం చేశామని తెలిపారు 28వ తేదీన హెలిప్యాడ్ అనుమతి కోసం అధికారులని కోరామని చెప్పారు. ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదని అన్నారు. కాకాణితో ములాఖత్ అయ్యేందుకు జగన్ వస్తే ప్రభుత్వానికి ఎందుకు భయమని ప్రశ్నించారు. జగన్‌కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో హెలిప్యాడ్ చూపించారు. అక్కడ హెలికాప్టర్ దిగడం సరైంది కాదని ఏవియేషన్ అధికారులు అంటున్నారు. ఎంత అడ్డుకోవాలని చూసినా 3వ తేదీన నెల్లూరుకు జగన్ వచ్చి తీరుతారుని అన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. జూన్ 26న మొదటగా జగన్ రావాల్సి ఉండేదని కావాలనే కాకాణికి ఆ సమయంలో పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. తర్వాత జూలై 3వ తేదీన జగన్ పర్యటన ఖరారు చేసి 27వ తేదీన అనుమతుల కోసం అధికారులకి వినతిపత్రం ఇచ్చామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొత్తూరు వద్ద ఓ స్కూల్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశామని వివరించారు రెండు ప్రాంతాలని హెలిప్యాడ్ కోసం చూసి అధికారులకి చెబితే ఒక కిలోమీటర్ దూరంలో హెలిప్యాడ్ పెట్టుకోమన్నారు. 100 నుంచి 200 మంది వరకే ఉండేలా చూసుకోవాలని చెప్పారు. జైల్ కి దగ్గరలో ముళ్లపొదల్లో హెలిప్యాడ్ పర్మిషన్ ఇస్తాం అన్నారు. అక్కడ హైటెన్షన్ వైర్లు ఉన్నాయని పెద్ద బిల్డింగ్ ఉందని అక్కడ హెలికాప్టర్ దిగడం కష్టం అని ఏవియేషన్ అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ హెలికాప్టర్ దిగి వెళ్ళాలి అంటే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని తెలుస్తోందని చెప్పారు. జగన్ పర్యటనకి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు జగన్ పర్యటనకు 100 మందికి మాత్రమే అనుమతి అంటే ఎంతవరకు సమంజసం అన్నారు. స్వేచ్ఛగా తిరిగే హక్కు ఏపీలో ఎవ్వరికీ లేదాని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో కందుకూరులో 6మంది చనిపోయారని మిమ్మల్ని ఎక్కడన్నా వైసీపీ ప్రభుత్వం ఆపిందాన్నారు. జగన్‌కి వస్తున్న ప్రజాదరణని చూసి ఓర్చుకోలేక ఇలా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మేరుగ మురళి, నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌చార్జ్ అనం విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణయ్యకు ఆత్మీయ పదవి విరమణ శుభాకాంక్షలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థలో పట్టణ ప్రణాళిక విభాగంలో ట్రేసర్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన పోట్ల క్రిష్ణయ్యను మేయర్ పొట్లూరి స్రవంతి, కమిషనర్ వైఓ నందన్, ఇతర విభా గాల అధికారులు ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు విధుల పట్ల కృష్ణయ్య కనబరిచిన క్రమశిక్షణను ప్రశంసించి, పదవీ విరమణ శుభాకాంక్షలను తెలియజేశారు. ఆత్మీయ పదవి విరమణ వేడుకల్లో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్మోహన్ రావు, సీపీ హిమబిందు, మేనేజర్ రాజేశ్వరి, సూపరింటెండెంట్ నరేంద్ర, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పి.శీనయ్య, మునిరత్నం, అజయ్, పిఆర్వో కృష్ణ కిషోర్, 35, 34వ డివిజన్ వార్డు సచివాలయం అడ్మిన్‌లు సయ్యద్ అబ్దుల్ జబ్బర్, రమేష్, వార్డు సచివాలయం కార్యదర్శులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాన్న జైల్లో ఉన్నా.. కార్యకర్తల్లో మనోధైర్యం : కాకాణి పూజిత



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తమ తండ్రి, రాష్ట్ర మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి జైల్లో ఉన్నప్పటికీ ఆదరణ తగ్గలేదని కార్యకర్తల్లో మనోధైర్యం ఉందని కాకాణి పూజిత అన్నారు. సోమవారం ముత్తుకూరు పార్టీ కార్యాలయంలో మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలతో ఆమె సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల వారీగా పార్టీ నాయకత్వాన్ని పరిచయం చేసుకున్నారు. ఈ నేపధ్యంలో సన్మానం కార్యక్రమం జరిగింది. అనంతరం పూజిత మాట్లాడారు. ఈనెల మూడో తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు వస్తున్నట్లు అన్నారు. జైల్లో ఉన్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శ చేస్తారన్నారు. పార్టీ నాయకత్వం బలంగా ఉందన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని ఆమె అన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కస్టడీలో కాకాణికి ప్రశ్నల పరంపర

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోర్టు సమీపంలో అక్రమంగా చెక్ పోస్ట్ పెట్టి డబ్బులు వసూలు చేసారనే ఆరోపణల కేసులో నిందితుడైన వైసిపి నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డిని సోమవారం పోలీసులు విచారించారు. కృష్ణపట్నం పోర్టు సీఐ రవి నాయక్, ముత్తుకూరు ఎస్ఐ విశ్వనాథరెడ్డి కాకాని గోవర్ధన్‌రెడ్డిని విచారించారు. ఈ విచారణలో కాకాని గోవర్ధన్ తరపు న్యాయవాది సమక్షంలో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5:00ల వరకు విచారించిన అనంతరం గోవర్ధన్ రెడ్డిని జిల్లా జైలుకు తరలించారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం పోలీస్ విచారణ సాగింది, రెండో రోజు మంగళవారం కూడా గోవర్ధన్ రెడ్డిని విచారించాల్సి ఉంది.

## యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందలి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘంలో సభ్యులుగా నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాఠశాలలన్నింటిలో సభ్యత్వ నమోదును సోమవారం ప్రారంభించుట జరిగింది. అనంతరం యుపిఎఫ్ సభ్యులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై నిత్యం పోరాడే ఏకైక యూనియన్ యుటిఎఫ్ అని తెలియజేశారు. యుటిఎఫ్ నిర్వహించిన ఉద్యమాల వల్ల ఉపాధ్యాయుల సమస్యలు చాలావరకు పరిష్కారం అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్, జిల్లా ఎఫ్ డబ్ల్యు ఎఫ్ నాయకుడు నాయబ్ భాష, సీనియర్ కార్యకర్తలు వెంకటయ్య, సాంబశివారెడ్డి, టీసీ వెంగయ్య, మస్తాన్ భాష, తిరుపాలు, భాస్కర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని తిమ్మానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన మహిమలూరు సూర్య ప్రకాష్ రావును పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు, బంధుమిత్రులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ.. వృత్తి పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని వారి సేవలను ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ, ఎమ్మార్జీ రాజేంద్రకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడు బీసీ సెల్ అధ్యక్షుడిగా గుర్రం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల పరిధిలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రం నాగేశ్వరరావు యాదవ్‌ను రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో మర్రిపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారని మండల టీడీపీ శ్రేణులు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. గుర్రం నాగేశ్వరావు యాదవ్‌కు బీసీ సెల్ అధ్యక్షుడిగా పదవి ఇవ్వడంపై మండల బీసీ వర్గీయులు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నాగేశ్వరయాదవ్ విలేకరులతో మాట్లాడుతూ.. తనకు ఇచ్చిన మండల బీసీ సెల్ పదవికి తన వంతు సహాయ సహకారాన్ని అందించి కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాటలు వమ్ము చేయకుండా తెలుగుదేశం పార్టీకి వన్నెతెచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. మర్రిపాడు మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు సాయశక్తుల సేవకుడిగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు.

మైదానాలు లేక ఆటలకు ఆటంకాలు

# స్టేడియంకు మోక్షం కల్పించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో తగు మైదానాలు, ఆటస్థలాలు లేక ఆటలు, క్రీడలకు ప్రోత్సాహం కరువైందని సర్వత్రా వాపోతున్నారు. విద్యాసంస్థల్లో కానీ, ఇతర ప్రాంతాల్లో కానీ తగిన మైదానాలు, ఆటస్థలాలు లేవు. ఆటలు, క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా 13 సంవత్సరాల క్రితం అప్పటి ఆత్మకూరు ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరులో స్టేడియం నిర్మాణానికి ఒకకోటి రూపాయలు నిధులు మంజూరు చేయించి టెండర్ ప్రక్రియను పూర్తిచేయించి పనులు ప్రారంభింపజేశారు. స్టేడియం నిర్మాణం కొంతవరకు పూర్తయి నిలిచిపోయింది. అనంతరం వచ్చిన పాలకులు ఎవ్వరూ ఈ స్టేడియం నిర్మాణం గురించి కనీసం యోచించిన దాఖలాలు లేవు. ఏదేని ఆటలు,క్రీడల పోటీల సందర్భంగా ప్రజాప్రతినిధులు అతిధులుగా హాజరుకావడం, తాము ఆటలు,క్రీడలకు అధికప్రాధాన్యత ఇస్తామని, క్రీడామైదానాలను, పార్కులను వృద్ధిచేస్తామని ప్రకటించడం, కరతాళధ్వనులతో జనాలు సంబరపడడం, అనంతరం నేతలు ఏమాత్రం ఆ విషయం గురించి పట్టించుకొనకపోవడం పరిపాటిగా మారింది. యువత ఏదేని పొలాల్లో కాసింత విశాలంగా జాగా కన్పిస్తే అక్కడ ఆటలాడుకోవడం కన్పిస్తుంటుంది. విద్యార్థులైతే పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో తీరికవేళల్లో ఆటలాడుకోవడం జరుగుతుంది. అంతేతప్ప నిర్ధిష్టమైన ఆటమైదానం లేదా స్టేడియం లేకపోవడం అత్యంత అసౌకర్యంగా ఉంటోంది. 13సంవత్సరాలుగా అర్ధాంతరంగా నిర్మాణం నిలిచిపోయిన స్టేడియం గురించి పాలకులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకొనకపోవడం అత్యంత విడ్డూరంగా



ఉంది. కొంతమేరకు నిధులు వెచ్చించి నిర్మాణం జరిగిన స్టేడియం గురించి పాలకులకు ఎందుకు పట్టదని పదేపదే పట్టణ వాసులు ప్రశ్నిస్తూనే ఉన్నా ఫలితం లేకపోయింది. కాగా ఆనాడు ఆత్మకూరుకు స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఆత్మకూరు అభివృద్ధిప్రదాత ఆనం రామనారాయణరెడ్డి తాజాగా ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. గతంలో దాదాపు 2500కోట్ల రూపాయలతో ఆత్మకూరులో అనేక అభివృద్ధికార్యక్రమాలు చేసిన రామనారాయణరెడ్డి ఈదఫా కూడా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఆయన ఈ స్టేడియం గురించి దృష్టి సారించి పూర్తిచేయించి విద్యార్థులు, యువతకు ఆటలు,క్రీడలకు అవకాశం కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు.

# సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి : రైతుసంఘం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఉన్న పలుసమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని రైతుసంఘం ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ తదితరులు తహశిల్దారు పి.పద్మజాకుమారిని కోరారు. సోమవారం ప్రజాసమస్యలదినోత్సవం సందర్భంగా వారు ఒక వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. ముమ్మరంగా వరినాట్లు సాగుతున్నాయని, అవసరంమేరకు యూరియా అందుబాటులో లేదని వారు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సుమారు ఒక లక్ష ఎకరాల వరిపంట సాగవుతుందని, కనీసం 3లక్షల బస్తాల యూరియా అవసరంకాగా కేవలం 22వేల బస్తాల యూరియా అందుబాటులో ఉందని జెడిఏ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేద బలహీనవర్గాల ప్రజలకు కేటాయించిన భూములను సిజెఎఫ్ఎస్ రద్దుచేసినా ఆభూములకు పట్టాలివ్వలేదని ఆరైతులతో కలిసి ఒక వివనిపత్రం అందజేశారు. ఆత్మకూరు పట్టణంలో వాగుపోరంబోకు స్థలం 15 ఎకరాలను 1901 సర్వేనెంబర్‌లో స్థానిక ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజీవారికి కేటాయించారని, ఆకేటాయింపులో సరైన పద్దతులు పాటించలేదని 2012లో రెవిన్యూఅధికారులు ఆంక్షలు విధించగా కాలేజి యాజమాన్యం స్టేపొందగా 2024లో ఆ స్టే రద్దయిందన్నారు. కాగా ఇటీవల ఆస్థలానికి చెరువు మట్టి తోలుతున్నారని, వీవర్స్‌కాలనీ ఇళ్లముందు, రోడ్లపై తోలుతున్నందున వారికి అత్యంత ఇబ్బందికరంగా ఉందని, పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకుంటామని తహశిల్దారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతుసంఘ నాయకులు లక్కు కృష్ణప్రసాద్‌తోపాటు జి.లక్ష్మిపతి, శ్రీనివాసులురెడ్డి, హాజరత్తమ్మ, ఆర్.వెంకటేశ్వర్లు, తోడేటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీపదవులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పార్టీపదవులు పొందినవారు బాధ్యతాయుతంగా సేవానిరతితో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని, పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహించాని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం పరిశీలకులు జాఫర్‌షరీఫ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డిల ఆదేశాలతో పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 5, 9, 20, 21, 23 వార్డుల టిడిపి కమిటీలను అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎంపికచేశారు. 5వవార్డు టిడిపి అధ్యక్షుడుగా నలిశెట్టి శ్రీనయ్య, 9వవార్డు అధ్యక్షుడుగా కొప్పోలు ప్రదీప్‌రెడ్డి, 20వవార్డు అధ్యక్షుడుగా గుర్నాథం శ్రీనయ్య, 21వవార్డు అధ్యక్షుడుగా కాసా రాధాకృష్ణ, 23వవార్డు అధ్యక్షుడుగా చెరుకూరు ప్రసాద్‌నాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇతర కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగానే ఎన్నుకున్నారు. వారందరికీ పరిశీలకులు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసేవారికే ప్రాధాన్యత లభిస్తుందని, గుర్తింపు ఉంటుందని, కమిటీల్లో పదవులు లభిస్తాయని, వారు పార్టీ పటిష్టానికి, బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి, ఆయా వార్డుల అభివృద్ధికి శ్రద్ధతో కృషిచేయాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, వారికి తరచూ వివరిస్తుండాలని



జాఫర్‌షరీఫ్, చంద్రారెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర నాయకురాలు పులిమి శైలజారెడ్డి, , జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, మొలబంటి రాజశేఖర్, తెలుగుదేశం నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, కాపా వెంకటసుబ్బయ్య, గౌస్ మొహిద్దీన్, నాగులూరు చిన్నబ్బయ్య, యు.బాలకొండయ్య, ఆయా వార్డుల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

## దోమలనివారణకు చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం మున్సిపాలిటీ అన్నపేరేకానీ జనాల అవస్థలు గురించి అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరులో కోతులు, కుక్కలు, గోమాతల బెడద తీవ్రంగా ఉంటూ జనాలు ఆందోళనకు గురవుతూ తరచూ ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండడం, పట్టణ మద్యలో పంటకాలువలు కూడా ఉండడంతో దోమలు విపరీతంగా ఉన్నాయి. జనాలు మెష్‌లు, దోమతెరలు తదితర ఎంతగా నివారణ చర్యలు చేపడుతున్నా దోమలు తగ్గడం లేదు. ఏళ్ళతరబడి పట్టణంలో బ్లీచింగ్ చల్లడం కానీ, ఫాగింగ్ చేయించడం కానీ, మలాథియాన్ పిచికారి చేయించడం కానీ లేనేలేదు. మున్సిపాలిటీలో ఏళ్ళ తరబడి దోమల నివారణకు మున్సిపాలిటీ తరపున చర్యలు లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. మున్సిపాలకులు ఈ దోమల నివారణ గురించి ఏమాత్రం ఆలోచించి కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన దాఖలాలు లేవు. అధికారులు కూడా ఈవిషయమై నిర్లక్ష్యంగా ఉన్నారన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. ఎవరైనా ప్రముఖులు పర్యటించే సందర్భంగా రోడ్లపై బ్లీచింగ్ దర్శనమిస్తుందే తప్ప పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించే పరిస్థితి లేదు. గతంలో ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, మలాథియాన్ పిచికారి చేయించడం జరుగుతుండేది. నాలుగేళ్ళుగా అలాంటి పరిస్థితి లేదని సర్వత్రా విమర్శిస్తున్నారు. పాలకులపై కూడా విమర్శలు తీవ్రంగానే ఉన్నాయి. మరి పాలకులు, అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడుగా తిరుపతయ్య



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడుగా పీరుగు తిరుపతయ్య నియమితులయ్యారు. ఈమేరకు ఆయన సోమవారం పట్టణ బిజెపి అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, బీజేపీ సీనియర్ నాయకుడు కరటంపాటి సుధాకర్‌ల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. మంచి నాయకత్వంతో సేవాభావంతో ఎస్టీ మోర్చాను బలోపేతం చేస్తానని తిరుపతయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు. బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని, కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతానని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన గుర్తింపుతో ఎస్టీమోర్చాను విస్తృత పరచేందుకు పట్టుదలగా శ్రద్ధగా కృషిచేయాలని సంతోష్‌కుమార్, సుధాకర్‌లు తిరుపతయ్యకు సూచించారు.

## ఉపాధ్యాయురాలిని సన్మానించిన చైర్మన్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న సిహెచ్ సుబ్బమ్మ పదవి విరమణ సందర్భంగా ఆ పాఠశాల చైర్మన్ చిన్న జనసేన అతని భార్య ఓరుగంటి ప్రమీల ఆమెను సోమవారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలల్లోని అధ్యాపక సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఆమె పాఠశాలకు చేసినటువంటి సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఆమెకు పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## అచ్చమాంబ హుండీ ఆదాయం రూ.85,460లు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఇటీవల వారం రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు జరిగి ముగిసిన విషయం విధితమే. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం హుండీ ఆదాయం రూ.85,460లు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చినటువంటి హుండీ ఆదాయాన్ని లెక్కించిన పక్షంలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ తెలిపింది. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ శాతం భక్తులు హాజరైనందున ఉండి ఆదాయం కూడా స్వల్పంగా పెరిగినట్లు తెలిపారు.



# వీఆర్ హై స్కూల్‌కు అంతర్జాతీయ ప్రమాణాలతో డిజిటల్ విద్య

- ఏడో తేదీన మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం
- పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ
- వీఆర్‌సీలో ప్రైమరీ తరగతులను ప్రారంభించిన మంత్రి
- తల్లిదండ్రులు, పిల్లలతో కోలాహలంగా మారిన వీఆర్‌సీ పాఠశాల
- థాంక్యూ నారాయణ సార్ అంటూ గట్టి నినాదాలు చేసిన విద్యార్థులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వీఆర్ హై స్కూల్‌కు పూర్వ వైభవం వచ్చింది. ఎటు చూసినా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది. అంతర్జాతీయ ప్రమాణాలతో డిజిటల్ విద్య అందించేందుకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. నగరంలో సోమవారం అట్టహాసంగా వీఆర్ హైస్కూల్లో ప్రైమరీ తరగతులను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. తొలిరోజు చిన్నారులతో పాటు వీఆర్సీకి వచ్చిన తల్లితండ్రులతో సందడి వాతావరణం నెలకొంది. వీఆర్ హైస్కూల్లో ఏర్పాట్లు, తరగతి గదులు డిజిటల్ విధానం, క్లాస్ రూమ్స్, ప్లే గ్రౌండ్ చూసి విద్యార్థులు తల్లిదండ్రులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. థాంక్యూ నారాయణ సార్ అంటూ వారంతా నినాదాలు చేశారు. ఆజన్మాంతం రుణ పడి ఉంటామంటున్న పేద తల్లితండ్రులు మంత్రి నారాయణ ఎదుట బావోద్వేగానికి గురయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులను మంత్రి నారాయణ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. తరగతి గదులన్నింటినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమైన వీఆర్సీ భవనాలను, ప్లేగ్రౌండ్‌ని అధికారికంగా ఏడో తేదీన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రారంభిస్తారని తెలిపారు. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకూ ఈరోజు తరగతులు ప్రారంభించామన్నారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకూ ఎల్లుండి నుంచి స్టార్ట్ చేస్తామని తెలియజేశారు. తాను చదివిన వీఆర్ హైస్కూల్‌ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. శ్రమించిన నా పిల్లలు, ఎన్సీసీ కంపెనీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తొలిరోజు స్కూల్‌కి వచ్చిన పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఈరోజు నాకు చాలా సంతృప్తిగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. వీఆర్సీ తరహాలో మరో రెండు స్కూల్స్‌ని సిద్ధం చేసేందుకు డీఎస్ఆర్ కంపెనీ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉన్నత స్థితిలో ఉన్న నెల్లూరు వాసులు స్కూల్స్ ఆధునీకరణకు పీ4 ద్వారా ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. వేలాదిమంది పేదపిల్లల భవిష్యత్తుకు సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తిక్, మున్సిపల్ కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ క్లస్టర్ అజయ్, కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి, ప్రెసిడెంట్ సుజన్, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.




సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


# మా బడి నుండి పిల్లలను తరలించవద్దు..



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను తరలించవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ చైర్మన్ కుమ్మరిగుంట బాలకృష్ణ మాట్లాడారు. అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని స్కూల్ కమిటీ చైర్మన్ తెలిపారు. 500 నిర్వాసిత కుటుంబాలకు సంబంధించి పిల్లల చదువు కోసం ప్రత్యేకంగా ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పట్నుంచి పిల్లలు ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తు వస్తున్నారని చెప్పారు. నేడు మోడల్ స్కూల్ పేరుతో ఈ పాఠశాల విద్యార్థులను ఒక కిలోమీటర్ నుండి ఆఫ్ కిలోమీటర్ వరకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం తగదన్నారు. చిన్న పిల్లలు అంత దూరం వెళ్లడానికి ఇబ్బందులు పడతారన్నారు. మండలంలో పోతేగుంట పంచాయతీ పరిధిలో వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పోతేగుంట సర్పంచ్ కుమ్మరిగుంట బుజ్జమ్మ, తెలుపుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సైదాపురంలోని ఎస్సీ కాలనీలో పాల్గొన్నారు.

## ఇద్దరుకి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు

- జడ్పీ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామక ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనంఅరుణమ్మ సోమవారం అందజేశారు. జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో కారుణ్య నియామకాల క్రింద ఆఫీస్ అబార్డినేట్లుగా జ్యోతి కొండలరావుకి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏఎస్ పేటకు, జి.చైతన్య ప్రకాష్‌ను జిల్లా ప్రజా పరిషత్, నెల్లూరుకు నియామక ఉత్తర్వులను జడ్పీ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈఓ మోహన్ రావు, ఆత్మకూరు, కోవూరు జడ్పిటిసి సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారులు, పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు కే.బీమారెడ్డి పాల్గొన్నారు.

# ఎస్పీ పీజీఆర్ఎస్‌కు 74 ఫిర్యాదులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా వ్యాప్తంగా 74 ఫిర్యాదులు అందాయి. టౌన్ డీఎస్పీ సింధు ప్రియా ఫిర్యాదు దారుల నుంచి వినతులు స్వీకరించి, ఫిర్యాదు దారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్బీ-2 సీఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

### వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..

▶▶కొండాపురం పరిధికి చెందిన దివ్యాంగురాలుని మ్యాట్రిమోనీ ద్వారా వెస్ట్ గోదావరికి చెందిన మల్లుల రాజకుమార్ అనే వ్యక్తి పరిచయం చేసుకుని, ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మూడు లక్షలు నగదు తీసుకొని ఇప్పుడు పెళ్లి చేసుకోకుండా దూరం పెడుతున్నాడని, నగదు తిరిగి ఇవ్వలేదని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶దగదర్తి పరిధికి చెందిన మహిళ బిట్రగుంట పరిధిలో ఓ డిగ్రీ కళాశాలలో చదువుతున్నట్లు, తెల్లగుంటకు చెందిన బూదురు భరత్‌కుమార్ అనే వ్యక్తి వెంటపడుతూ ప్రేమించాలని పెళ్లి చేసుకోవాలని లేదంటే చంపుతానని బెదిరిస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.

– చిన్నబజార్ పరిధికి చెందినటువంటి వ్యక్తి, తనకు తెలిసిన బంధువు గిడిగి సురేష్ అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో పనిచేస్తున్నానని చెప్పి తన ఇంటిని రిజిస్ట్రేషన్ చేయిస్తానని నమ్మించి తన దగ్గర తన తమ్ముడు దగ్గర కలిపి 2,10,000/- నగదు తీసుకొని మోసం చేశాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶మనుబోలు పరిధికి చెందినటువంటి వృద్ధుని తన కుమారుడు 3కోట్లు విలువ చేసే ఆస్తి అంతా తీసుకొని తన ఆరోగ్యం పట్టించుకోకుండా కనీసం అన్నం కూడా పెట్టకుండా బాధలకు గురి చేస్తున్నాడని అదేవిధంగా కావలి 2టౌన్ పరిధికి చెందినటువంటి వృద్ధురాలిని, తను టీబీ వ్యాధితో బాధపడుతున్నట్లు, తన పెద్ద కుమారుడు కోడలు తన పేరు మీద ఉన్న రెండు ఎకరాలు పొలం, ప్లాట్లు ఇవ్వమని ఇబ్బందులు గురి చేస్తున్నట్లు, తన ఆరోగ్యం గురించి పట్టించుకోవట్లేదని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶సంగం పరిధికి చెందిన మహిళ యొక్క భర్తను రాగయ్య మరికొంతమంది పాతకక్షలను మనసులో పెట్టుకుని దాడి చేసినట్లు ప్రస్తుతం నగరంలోని ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶నెల్లూరు రూరల్ పరిధికి చెందినటువంటి మహిళ యొక్క కుమార్తె నెల నుండి కనిపించడం లేదని, దానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, తన కుమార్తె ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.

▶▶వెంకటాచలం పరిధికి చెందినటువంటి మహిళ 2017లో ప్రేమ వివాహం చేసుకున్నట్లు, ప్రస్తుతం ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, తన భర్త వివాహేతర సంబంధం పెట్టుకొని తన బాగోగులు చూసుకోవడం లేదని, అత్తమామలు కూడా పట్టించుకోవడంలేదని అదేవిధంగా రాపూరు పరిధికి చెందినటువంటి మహిళ తన భర్త అత్తమామలు శారీరకంగా మానసికంగా వేధిస్తున్నట్లు, తనని, పిల్లల్ని ఇంటి నుంచి గెంటివేసారని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.